సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 20 జూన్ 2024 | పేజీలు 16

### కేసీఎం పైపుల స్కామ్ పై
# లోకాయుక్తాలో ఫిర్యాదు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** తుంగభద్ర పుష్కరాల సమయంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కొనుగోలు చేసిన రూ.6కోట్ల విలువ గల పైపులలో పుష్కరాలు పూర్తయిన తర్వాత వాటిలో సుమారు రూ.4కోట్లు విలువ చేసే పైప్‌లు కనిపించక పోడంపై బుధవారం కర్నూలుకు చెందిన న్యాయవాదులు బి.మోహన్‌క్రిష్ణ, కె.గణేష్‌లు ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తలో ఫిర్యాదు దాఖలు చేశారు. పైపులు కనిపించకుండా పోవడంలో ఇద్దరు వైసీపీ నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఉన్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పైపుల స్కాంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కుంభకోణంలో ప్రభుత్వానికి జరిగిన ఆర్థిక నష్టాన్ని ఆయా వ్యక్తుల నుంచుఇ వసూలు చేయాలని పిటిషన్‌లో కోరారు.



పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాదులు

- కేంద్ర కరవు పరిశీలన బృందంతో రైతులు
- ఎకరాకు రూ.10వేలు నష్ట పరిహారం ఇప్పించాలని కోరిన రైతులు
- కర్నూలు జిల్లాలో కరవు ప్రాంతాల్లో పర్యటించిన ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు

# మమ్మల్ని ఆదుకోండి


పంట నష్టం పై ఫోటోలను తిలకిస్తున్న కేంద్ర బృందం


నష్ట పరిహారం పెంచాలని వినతి పత్రం ఇస్తున్న రైతులు

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** రబీలో కరవు కారణంగా తీవ్రంగా నష్టపోయిన తమను ఆదుకోవాలని కర్నూలు జిల్లా రైతులు కేంద్ర కరవు పరిశీలన బృందంతో మొరపెట్టుకున్నారు. కర్నూలుజిల్లాలోని ఆలూరు, కోడుమూరు మండలాల్లోని కరువు ప్రాంతాల్లో పరిస్థితులను ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం ఆలూరు మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో, కోడుమూరు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో 2023-24 రబీ సీజన్ లో దెబ్బతిని నష్టపోయిన శనగ, జొన్న, మొక్కజొన్న, పొగాకు, పత్తి, మిర్చి పంట పొలాలు ఆర్డబ్ల్యూఎస్, డ్వామా విభాగాల్లో జరిగిన నష్టాలను ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండేచర్ డైరెక్టర్ చిన్మయ పుండ్లిక్ రావు గాట్మేర్ (ఐఏఎస్),

మిగతా 2లో



కేంద్ర కరవు బృందానికి సమస్యలను వివరిస్తున్న రైతులు

## గాజులదిన్నె ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల మరమ్మత్తులకు పూనుకున్న అధికారులు


గాజులదిన్నె క్రస్ట్ గేటు వద్ద మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టుకు ఉన్న ఆరు క్రస్టు గేట్లు మర్మత్తుకు నోచుకోక స్టక్ అయిపోవడంతో దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం వరదలు వస్తే ప్రాజెక్టుకు ఉన్న ఆరు గేట్లు మర్మత్తుకు నోచుకోకపోవడంతో వరద సమయంలో గేట్లను ఎత్తడం కష్టం అని సమస్యను ఎమ్మెల్యే బివి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి.జయ నాగేశ్వరరెడ్డి గత ఆదివారం ప్రాజెక్టును సందర్శించి అధికారులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం వరదలు వస్తే ప్రాజెక్టుకు ఉన్న ఆరు గేట్లు ఎత్తి నీటి విడుదల చేసేందుకు వీలులేకపోతే ఎట్లా అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే

మిగతా 2లో

## మున్సిపాలిటీ పై 'మంత్రి దృష్టి'



- టెండర్ పనులకు బ్రేక్
- త్వరలో సమీక్షా సమావేశం
- నిలిచిన అభివృద్ధి పనులు
- 'గడప గడప'కు పనుల పై 'పీఠముడి'


నంద్యాల మున్సిపాలిటీ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపాలిటీపై మంత్రి ఫరూక్ దృష్టి సారించారు. రాష్ట్రంలో అధికార మార్పిడితో పాలనపై మంత్రి పట్టు బిగిస్తున్నారు. నంద్యాల మున్సిపాలిటీలో అభివృద్ధి టెండ ర్ పనులు నిలిచిపోయాయి. త్వరలో మంత్రి మున్సిపల్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు పనులపై పీఠముడి పడింది. వివరాల్లోకి వెళితే..

మిగతా 2లో

## మట్కా గ్యాంగ్ ఆఫ్ కోసిగి

- వందగల్లులో ఓపెన్-క్లోజ్‌కు అడ్రస్ లేదు
- జోరు మీదున్న మట్కా
- గ్రామ గ్రామాన మట్కాతో కళకళ
- పగలు ఓపెన్-రాత్రి క్లోజ్



**కోసిగి మేజర్ న్యూస్:** ఉదయం లేవగానే కూలీ, నాలీ చేసుకునేందుకు వెళ్లాల్సిన పేద ప్రజలు ఉదయం లేవగానే ఓపెన్ యే నెంబర్ వచ్చింది. క్లోజ్ ఏ నెంబర్ వచ్చింది అంటూ.. బస్టాండ్, హోటళ్ళు,

మిగతా 2లో

### ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు
## అకౌంట్స్ సమర్పించాలి



మాట్లాడుతున్న డీఆర్‌వో మధుసూదన్‌రావు

సూర్య



# మమ్మల్ని ఆదుకోండి

(మొదటి పేజి తరువాయి)

తాగు నీరు, పారిశుద్ధ్యశాఖ డిప్యూటీ అడ్వైజర్ (పీహెచ్ఈ) ఆషిస్ పాండే, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరీ అరవింద కుమార్ సోని పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం సభ్యులు ముందుగా ఆలూరు మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో దెబ్బతిన్న శనగ, జొన్న తదితర పంటలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. అందుకు సంబంధించిన వివరాలను వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో అడిగి తెలుసుకున్న తరువాత ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని రైతుల సమస్యలను, ప్రభుత్వం నుండి కోరుకుంటున్న సహాయ సహకారాల గురించి అడిగి తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి రబీ కరువు పరిస్థితులను వివరిస్తూ జిల్లాలో సుమారుగా 3.95 లక్షల మంది సన్నకారు రైతులు, చిన్న రైతులు ఉన్నారని వారిలో చాలా వరకు పంటలు వర్షాధారం మీదనే ఆధారపడి ఉన్నాయన్నారు. గత నవంబరు 41 శాతం వర్షం, సెప్టెంబరు, అక్టోబరు, డిసెంబరు మాసాల్లో తక్కువ శాతం మాత్రమే నమోదు అయ్యిందని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఉన్న 26 మండలాల్లో 18 మండలాలను కరువు మండాలుగా ప్రకటించారన్నారు. ఆలూరు ప్రాంతంలో ఎక్కువ శాతం శనగ పంటను ప్రధాన పంటగా వేయడంతో పాటు జొన్న పంటను కూడా పండించారన్నారు. సాధారణ వర్షపాతం ఉన్న సమయంలో ఒక ఎకరాకు ఎనిమిది క్వింటాళ్లు పంట చేతికి వచ్చేదని, కరువు సమయంలో మాత్రం ఒక ఎకరాకు 1 నుంచి 3 క్వింటాళ్లు పంట మాత్రమే చేతికి వచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారి ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం సభ్యులకు వివరించారు. అనంతరం ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం సభ్యులకు రైతు సంఘాల నాయకులు, రైతులు వారి సమస్యలను వివరిస్తూ వర్షాలు తక్కువగా పడడం వల్ల చాలా వరకు పంట పొలాలను నష్టపోయామాని, నష్టపరిహారం క్రింద ఎకరాకు రూ.6300/- ఇచ్చారని, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఎకరాకు 10 వేల వరకు నష్టపరిహారం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తుగ్గలి, కర్నూలు మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. విత్తనాల కొనుగోలులో కూడా 90 శాతం సబ్సిడీ మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోతున్నామని వాటిని అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ఇన్సూరెన్స్ నగదును కూడా సరైన సమయంలో రైతులకు అందజేయాలని రైతు సంఘం నాయకులు కరువు బృందం సభ్యులకు వివరించారు.

**కోడుమూరు మండల కేంద్రంలో ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులకు రైతులును వివరించిన సమస్యలు :**

కోడుమూరు రైతు రామకృష్ణ మాట్లాడుతూ నాలుగు ఎకరాలు శనగ పంట వేయగా 77 కేజీలు మాత్రమే పంట వచ్చిందని తెలిపారు. ప్యాలకుర్తి గ్రామ రైతు మనోహర్ మాట్లాడుతూ మూడు ఎకరాలు శనగలు వేయగా కేవలం 50% మాత్రమే పంట చేతికి వచ్చిందని తెలుపుతూ, స్వామినాథన్ కమీషన్ రికమండేషన్ ప్రకారము ఎకరానికి రూ.25 వేల చొప్పున అందించాలని కోరారు. కోడుమూరు రైతు ఫణీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ కూడా టిఎంఆర్ దాణ దొరకడం లేదని గేదెలు ఆకలితో ఇబ్బంది పడ్డాయని కావున టిఎంఆర్ దాణ సరఫరా చేయవలసిందిగా అభ్యర్థించారు. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పంట ఉపకరణాలు పాతవి అయిపోయ్యాయని నూతన సాంకేతికతతో కూడినపంట నూర్పిడి యంత్రాలను సబ్సిడీ ధరలలో అందించాలని కోరాగా అందుకు డైరెక్టర్ ప్రతిస్పందిస్తూ కోడుమూరు రైతులు అడిగిన సమస్యలను అన్నింటినీ నమోదు చేసుకోవడం జరిగిందని వాటిని పై అధికారు లకు నివేదించి వీలైనంత ఎక్కువ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఓ హిమప్రభాకర్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిపిఎం అనుపమ, హార్టికల్చర్ ఆఫీసర్ రామాంజనేయులు, ఎపిఎమ్ఐపి పిడి ఉమాదేవి, మత్స్యశాఖ అధికారి శ్యామల, సివిల్ సప్లై డిఎం షర్మిల, భూగర్భ జల అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీపై 'మంత్రి దృష్టి'

(మొదటి పేజి తరువాయి)

నంద్యాల మున్సిపాలిటీపై మంత్రి ఫరూక్ ఫోకస్ పెట్టారు. మున్సిపాలిటీలోని టెండర్ పనులు ప్రారంభానికి మంత్రి ఫరూక్ సానుకూలంగా లేనట్లు తెలుస్తోంది. త్వరలో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. గడప గడపకు పనులపై పీఠముడి పడే అవకాశాలు కనిపిస్తున్నారు. గత ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కింద ప్రతి వార్డుకు రూ.20లక్షల కేటాయించింది. మొదటి విడతగా రూ.2 కోట్లకు పైగా నిధులు విడుదల అయ్యాయి. అప్పటి వరకు జరిగిన పనులకు ఆ నిధులను చెల్లించారు. రెండవ విడత నిధులు విడుదల కావల్సి ఉండింది. ఆ సమాయానికి ఎన్నికల కోడ్ రావడంతో నిధులు విడుదల కాలేదు. ఎన్నికల్లో తిరిగి వైసీపీ అధికారంలోకి వస్తుందని భావించిన కొందరు కాంట్రాక్టర్ అభివృద్ధి పనులను పూర్తి చేశారు. మరి కొందరి కాంట్రాక్టర్ల పనులు జరుగుతున్నాయి. ఇంతలోనే అధికారం టిడిపి కైవసం కావడంతో పనుల కదలికలపై బ్రేక్‌లు పడ్డాయి. మంత్రిగా ఫరూక్ ప్రమాణస్వీకారం చేసిన తరువాత తనని కలిసి మున్సిపల్ ఉన్నతాధికారులకు అభివృద్ధి పనుల ప్రారంభంతో పాటు ప్రస్తుతం జరుగుతున్న పనులను నిలిపివేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. 35 వార్డులో జరుగుతున్న పనులను అధికారులు నిలిపివేశారు. ఇదే సమయంలో అధికారం మారడంతో గడప గడపకు పనుల బిల్లుల చెల్లింపు జనరల్ ఫండ్ కిందకు మార్చే ప్రయత్నాలు జరిగిన ట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ వైసీపీ అధికారంలో ఉంది. గడప గడప కింద చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను జనరల్ ఫండ్ కిందకు మార్చాలని మున్సిపాలిటీని పర్యవేక్షిస్తున్న కొందరు అధికారులపై వత్తిడి తీసుకొని వచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు అధికారుల నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో మున్సిపాలిటీలో తాము అధికారంలో ఉన్నామన్న వాఖ్యలు మున్సిపాలిటీ అధికార పక్షం నుంచి రావడంతో అధికారులు మౌనం దాల్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రూ.2 కోట్ల మేర పనులు వివిధ దశల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇతర పనుల విషయంలో అధికారం మార్పుతో బిల్లుల చెల్లింపుకు అధికారులు ముందుకు వెళ్లేందుకు సహసించలేకపోయారు. కాంట్రాక్టర్లు మంత్రిని కలిసి మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లినట్లు తెలుస్తోంది. స్పందించిన



**నిలిచి పోయిన కాల్వ నిర్మాణం**

మంత్రి ఇప్పటి వరకు పూర్తి అయిన పనుల బిల్లులకు రూపొందించాలని మంత్రి ఆదేశించినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీలో వైసీపీ అధికారంలో ఉండటంతో అధికార యంత్రాంగం ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఒక వైపు టిడిపి నాయకులకు, మరో వైపు వైసీపీ నాయకులకు చెప్పలేక సెలవులో పోయేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. పోలింగ్‌కు ముందు మున్సిపాలిటీ జనరల్ ఫండ్ రూ.3 కోట్ల వరకు సిఎంఎఫ్ఎస్ చేసిన విషయం అధికార పార్టీ చెవిన పడటంతో అధికార తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు ఆ వివరాలపై నివేదిక కోరినట్లు తెలుస్తోంది. ఒక కాంట్రాక్టర్‌కు పెద్ద మొత్తంలో చెల్లించడంపై అధికార తెలుగుదేశం పార్టీ తప్పుపడుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద అధికారం మారడంతో నంద్యాల మున్సిపాలిటీలో అధికారుల పరిస్థితి ముందు చూస్తే గొయ్యి...వెనుక చూస్తే నుయ్యి అన్న చందంగా మారడంతో తలలు పట్టుకుంటున్నారు. గడిచిన ప్రభుత్వంలో నంద్యాల మున్సిపాలిటీ కేంద్రంగా సాగిన నిధుల చెల్లింపులు... నామినేటేడ్ కింద పనుల అప్పగింత తదితర అంశాలపై అధికార పార్టీ ముఖ్య నేతలు మున్సిపల్ అధికారుల నుంచి నివేదిక కోరినట్లు తెలుస్తోంది. అప్పటి అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన అధికారులు జాబితాను ప్రస్తుత అధికార పార్టీ నేతల సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇరు పార్టీల మధ్య మధ్యస్థంగా ఉన్న కాంట్రాక్టర్లు బిల్లుల చెల్లింపులు నిలిచిపోవడంతో నలిగిపోతున్నారు. తమ బాధలను విన్నవించుకొనేందుకు అధికార పార్టీ నేతలను ఆశ్రయిస్తున్నారు. మొత్తం మీద మంత్రి సమీక్షా సమావేశంలో ఏలాంటి విషయాలు వెలుగుచూస్తాయోనని సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తుంది.

## గాజులదిన్నె ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల మరమ్మత్తులకు పూనుకున్న అధికారులు

(మొదటి పేజి తరువాయి)



**మరమ్మత్తుకు నోచుకోని ప్రాజెక్టు ఐదు క్రస్ట్ గేట్‌లు**

బీవీ జయనాగేశ్వరరెడ్డి అధికారుల పై మండిపడ్డారు. త్వరగా గేట్లను రిపేరు చేయించాలని ఆదేశించారు. రెండు రోజుల్లో కనీసం రెండు గేట్లు అయిన మర్మత్తు చేయాలని ఎమ్మెల్యే బివి అధికారులకు ఆదేశించారు. ఈయన ఇచ్చిన ఆదేశాలు మేరకు.. జీడీపీ అధికార యంత్రాంగం మర్మత్తు చర్యలు చేపట్టడం ప్రారంభించి బుధవారం జీడీపీ నాలుగో క్రస్టు మర్మత్తు చేసేందుకు అధికారులు పూనుకున్నారు. దీంతో నాలుగో గేటును రోప్ పైకి లేపి మర్మత్తు పనుల చేపడుతున్నారు. మిగతా ఐదుగేట్ల పనులను కూడా మరో 20 రోజులలో పూర్తి చేస్తామని జీడీపీ ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారు. దీంతో హమ్మయ్య ప్రాజెక్టు గేట్ల పనులు ప్రారంభమయ్యాయని దిగువ ప్రాంత గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నాలుగో గేటు పనులు చేస్తామని అధికారులు తెలుపుతున్నారు. ప్రాజెక్టుకు వరద నీరు వచ్చినా నాలుగో గేటు నుంచి నీటిని విడదల చేయవచ్చునని వారు పేర్కొంటున్నారు. మిగిలిన మరో ఐదు గేట్లను మరో 20 రోజులలో మర్మత్తు పనులు చేస్తామని అధికారులు చెపుతున్నారు.

# మట్కా గ్యాంగ్ ఆఫ్ కోసిగి

(మొదటి పేజి తరువాయి)

బజార్‌లలో నెంబర్లకోసం పరుగులు తీస్తున్నారు. కొత్తగా వచ్చిన గ్యాంగ్ ఆఫ్ గోదావరి సినిమా మాదిరి మట్కా గ్యాంగ్ ఆఫ్ కోసిగి అనే సినిమా మాదిరి మట్కా గ్యాంగ్‌తో కళకళలాడుతుంది. ప్రతిరోజు లక్షలాది రూపాయలతో బిజినెస్ నడుస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. వందగల్లు గ్రామంలో ఓపెన్‌తో మొదలై యే గ్రామంలో క్లోజ్ అవుతుందో తెలియని పరిస్థితి కోసిగి మండలంలో కనిపిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏ గ్రామం చూసినా.. ఏ గల్లి చూసినా.. ఎక్కడ పడితే అక్కడ మట్కాబీటర్లుతో కళకళలాడుతున్నారు. దీనితోపాటు మట్కాబీటర్లు మాతో మట్కా ఆడితే మందుతోపాటు రెండు వాటర్‌ప్యాకెట్లు కూడా ఉచితంగా ఇస్తామని మట్కా ఆడేవారికి బంపర్‌ఆఫర్లు కూడా ఇవ్వడం జరుగతుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. దానితోపాటు కర్ణాటకమద్యం తోడుకావడంతో కర్ణాటకమద్యం, మట్కా ఏర్పాటు కూడా అక్కడే సౌకర్యాలు కల్పించడంతో మట్కా ఆడేవాళ్ళకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలుస్తుంది. పగలు ఓపెన్‌తోను, రాత్రి క్లోజ్‌తో ప్రశాంతంగా మట్కా జరుగుతూనే ఉంది. దీనితో ఇంత బహిరంగ ప్రదేశాలలో విచ్చల విడిగా మట్కా, మద్యంలు జరుగుతుండడంతో ఏమి తెలియని పరిస్థితిల్లో ప్రజలు ఉన్నట్లు కూడా చర్చించుకోవడం జరుగుతుంది. రెండురోజుల క్రితం ఇద్దరు, ముగ్గురి మట్కాబీటర్లును పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. అయినా కూడా తగ్గేదేలే.. అన్నట్లు మట్కాబీటర్లు మట్కాను కొనసాగిస్తున్నారు. కొన్ని కుటుంబాలు మట్కాతో పూర్తిగా నాశనం అయినట్లు కూడా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్కా, మద్యంపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రీడల్లో సాధన చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణతో క్రీడల్లో సాధణ చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన అంతర్ పాఠశాలల షూటింగ్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, క్యారమ్స్, సెపక్‌తక్రా, టెన్నికాయిట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి పోటీలలో విజేతలుగా నిలవాలని ఆకాక్షించారు. క్రీడాకారులు ప్రతిరోజూ కొంత సమయం క్రీడా సాధనకు కేటాయిస్తే తాము ఎంచుకున్న క్రీడల్లో మంచి భవిష్యత్తును పొందవచ్చన్నారు. ఈ క్యార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం ప్రతినిధులు సుభకర్, రుద్రారెడ్డి, అవినాష్‌శెట్టి, జిల్లా వాలీబాల్ సంఘం ఉపాధ్యక్షుడు కళాధర్, డీఎస్సీ శిక్షకుడు రవి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించండి


బడిబాట కార్యక్రమంలో స్కూల్‌లో చేరిన విద్యార్థులతో అంగన్‌వాడి కార్యకర్త

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** రెండున్నర సంవత్సరాలు పైబడిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలంటూ అంగన్‌వాడి కార్యకర్త తులసమ్మ ఆధ్వర్యంలో బుధవారం అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు, కిశోర బాలికలకు బాలసభ నిర్వహించామని బాల్య వివాహాలు పిల్లల పెరుగుదలపై తల్లులకు అవగాహన కల్పించామని ఆమె అన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం 6సంవత్సరాలు నిండిన పిల్లలను తల్లిదండ్రుల సమక్షంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు ధృవీకరణ పత్రాల ద్వార స్కూల్‌లో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరమ్మ, ఉపాధ్యాయురాలు వాణి, అంగన్‌వాడి కార్యకర్త తులసమ్మ, హెల్పర్ రియాజ్‌బి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మారుతీ సకారం

## పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని బనగానపల్లె పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ మారుతీ సకారం అన్నారు. బుధవారంనాడు బనగానపల్లె అవుకు మండలాల్లో పనిచేసే పశుసంవర్ధకశాఖ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అవుకు మండల డాక్టర్లు డాక్టర్ భారతీ దేవి డాక్టర్ ఐశ్వర్యయ, బనగానపల్లె మండల డాక్టర్లు రామకుమార్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చిన్నబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మారుతి సకారంలో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వార ఉచితంగా సీజనల్ వ్యాధులకు టీకాలు వేయడం జరుగుతుందని అలాగే గాలికుంటు వ్యాధి , గొంతువాపు వ్యాధి, ఈ.పి వంటి టీకాలు సకాలంలో వేయించాలని ఇప్పటికే 70శాతం పశువులకు టీకాలు వేయడం జరిగిందని తొలకరి చినుకుల కారణంగా పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా టీకాలను వేయించాలని వారు తెలిపారు.

## 20న జర్నలిస్టులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఈ నెల 20న జర్నలిస్టులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫోటో వీడియో జర్నలిస్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నగరూరు రాఘవేంద్ర, జిల్లా అధ్యక్షుడు మీసాల రామస్వామి తెలిపారు. ఈ నెల 14వతేదీన నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో జర్నలిస్టులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో కంటి లోపాలు ఉన్న జర్నలిస్టులను గుర్తించామని, వారందరికీ ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## బ్యాంకింగ్ లావాదేవీలపై పూర్తిగా తెలుసుకోవాలి


వర్క్‌షాప్ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్‌:** ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ లావాదేవీల గురించి, డిపాజిట్ ఖాతాల గురించి పూర్తిగా తెలుసుకోవాలని సిల్వర్‌జూబ్లీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్.కుమార్ అన్నారు. బుధవారం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు అశోక్‌కుమార్ పర్యవేక్షణలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ ఫోల్డర్‌లో చేర్చబడాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలన్ని, బ్యాంక్ ఉత్పత్తులను ఉపయోగించాలని, బ్యాంకింగ్‌సేవలను తెలివిగా ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్లు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

# న్యాయవాద వృత్తిలో నైపుణ్యత సాధించాలి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** న్యాయవాద వృత్తిలో నైపుణ్యత సాధించాలని జూనియర్ సివిల్ జడ్జి భారతి పేర్కొన్నారు. బుధవారం స్థానిక బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా బోయ క్రాంతి నాయుడు సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, న్యాయవాద వృత్తి చాలా పవిత్రమైనది, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై న్యాయస్థానాలకు వస్తున్న బాధితులకు న్యాయం జరిగే వరకు కృషి చేయాలన్నారు. సీనియర్ న్యాయవాదుల వాదనలు, ప్రతివాదనలు పరిశీలిస్తూ, వారి సూచనలు, సలహాలు తీసుకొని మంచి న్యాయవాదిగా పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవి కుమార్, ట్రెజరర్ రాజశేఖర్, న్యాయవాదులు మైరాముడు, గోపాల్‌రెడ్డి, సురేష్ కుమార్, జూనియర్ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి

# క్రైమ్ స్పాట్

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

### ఇద్దరికీ గాయాలు

### గుట్టపాడు స్టేజ్ దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి





**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు జాతీయ రహదారి పై బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెంది ఇద్దరికీ గాయాలైనట్లు ఎస్సై రాజారెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని ఓర్వకల్లు గ్రామానికి చెందిన పెద్ద నాగరాజు సన్/ ఆఫ్ తిరుపాలు గుట్టపాడు స్టేజ్ దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందాడని మృతునికి భార్యా పిల్లలు ఉన్నారని తెలిపారు, అదేవిధంగా మండల పరిధిలోని కాల్వబుగ్గ కాశిరెడ్డి నాయన ఆశ్రమం దగ్గర నంద్యాల వైపు నుంచి కే ఏ 34 ఎన్ 8638 నెంబర్ గల కారు ముందుగా వెళుతున్న ఏపీ 21 టీఎఫ్ 1610 నెంబర్ గల సదన్ గా బ్రేక్ వేయడంతో వెనుక వైపు నుంచి వస్తున్న కారు ట్రాక్టర్ ను ఢీకొనడంతో కారు లో ఉన్న వెంకటేశ్వర్లు (45) అక్కడికక్కడే మృతిచెందగా కారులో ప్రయాణిస్తున్న కారు డ్రైవర్ కు మహిళలకు గాయాలయ్యాయని చికిత్స నిమిత్తం గాయపడిన వారిని కర్నూలు ప్రభుత్వాసుపత్రికి పంపించామని జరిగిన రెండు ప్రమాదాలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## నివాళులర్పించిన హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్


నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్‌:** సి.బెళగల్ మండలంలోని గుండ్రేవుల గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి తల్లి వెంకటేశ్వరమ్మ అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ గ్రామానికి చేరుకొని వెంకటేశ్వరమ్మ పార్థివ దేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట సి.బెళగల్ మండల వైసీపీ కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, సత్యరెడ్డి, టీజీ వెంకటేష్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## రెవెన్యూ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 20వ తేదీన రెవెన్యూ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఈక్రమంలో భాగంగానే గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ దినోత్సవ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మండలస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందన్నారు. పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను కూడా ఆ రోజున సన్మానించాలని సూచించినట్లు తెలిపారు.

# రాష్ట్ర సమగ్రతను కాపాడండి

## – బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా సంఘాల ఉద్యమాల ఫలితంగా గత వైసీపీ ప్రభుత్వం శ్రీభాగ్ ఒడంబడికను గౌరవిస్తూ ఆ ఒప్పందంలో భాగంగా రాయలసీమలో కొన్ని రాష్ట్రస్థాయి కార్యాలయాలను ఏర్పాటు చేసిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రాయలసీమలో ఏర్పాటు చేసిన కార్యాలయాలను అమరావతికి తరలిస్తున్నారన్న వార్తలను ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం శ్రీభాగ్ ఒడంబడికను గౌరవిస్తున్నామంటూనే కీలకమైన హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేయకుండా కొన్ని న్యాయ సంబంధిత సంస్థలను కర్నూలులో ఏర్పాటు చేసిన విషయాన్ని బొజ్జా గుర్తు చేశారు. సాగునీటి రంగాన్ని పూర్తిగా అలక్ష్యం చేసి ప్రాజెక్టులను శిథిలావస్థకు దిగజార్చిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వానికి 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాయలసీమ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌చేపట్టిన యువగళంలోనూ, పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రాజెక్టుల సందర్శన, తదనంతరం కార్యక్రమాలలో రాయలసీమ సమానాభివృద్ధికి, సాగునీటి రంగ అభివృద్ధికి సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల రిజర్వాయర్ తదితర నిర్మాణాలతో పాటు కర్నూలులో హైకోర్టు ఏర్పాటు, సీడ్‌హబ్, హార్టికల్చర్ హబ్ తదితర అనేక అంశాలను ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీపై సంపూర్ణ విశ్వాసంతో రాయలసీమ ప్రజలు ఆ పార్టీకి 2024 సార్వత్రిక ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టారని స్పష్టం చేశారు. రాయలసీమ కూడా ఆంధ్రప్రదేశ్‌లో భాగం అనే భావనతో రాయలసీమ సమానాభివృద్ధి కి చంద్రబాబు నాయుడు కార్యక్రమాలు చేపడతామని ప్రకటించడాన్ని సాగునీటి సాధన సమితి ఆహ్వానించిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర సమగ్రతకు విచ్ఛిన్నం జరగకుండా ఆపాలని బొజ్జా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.


మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

## కరాటేలో ప్రతిభ చూపడం హర్షణీయం

### – మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



క్రీడాకారుడిని అభినందిస్తున్న టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** జిల్లా కరాటే క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చూపడం హర్షణీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. పుణేలో జరిగిన అండర్ 15 8వ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో షాన్‌మీరాజ్ గోల్డ్‌మెడల్, సిల్వర్ మెడల్ సాధించారు. ఈ మేరకు బుధవారం నగరంలోని టీజీ వెంకటేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాకారుడు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకరావడం అభినందనీయమన్నారు. క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందనానరు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మౌలాలి, జలీల్, అహమ్మద్, జోయెబ్‌ఆర్మాన్ పాల్గొన్నారు.

## బీజేపీని బలోపేతం చేస్తూ ముందుకు వెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతునున బిట్ర శివనారాయణ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్లాని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివనారాయణ అన్నారు. బుధవారం నగరంలోని దేవి ఫంక్షన్ హాల్‌లో కర్నూలు పార్లమెంట ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిట్ర శివనారాయణ మాట్లాడుతూ ఇతర రాజకీయ పార్టీలనుంచి వచ్చే కార్యకర్తలను, నాయకులను బీజేపీలో చేర్చుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీని బలబమైన పార్టీగా చేసేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘువేంద్ర, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి అంకల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కనిగిరి నీలకంఠ, చంద్రమౌళి, కపిలేశ్వరయ్య, పొలంకి రామస్వామి, సావిత్రి, వినిషారెడ్డి పాల్గొన్నారు.

## హోంమంత్రిని కలిసిన పోలీసుల సంఘం నాయకుడు



హోంమంత్రి వంగలపూడి అనితతో టి. పెద్దయ్య

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామానికి చెందిన పోలీసుల సంఘం రాష్ట్ర నాయకుడు టి.పెద్దయ్య బుధవారం విజయవాడలో హోంమంత్రి వంగలపూడి అనితను మర్యాద పూర్వకంగా కలిశారు. టి.పెద్దయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పడటంతో హోంమంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపామన్నారు. కొత్త ప్రభుత్వంలో పోలీసుల సమస్యలు పరిష్కరించి, ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చాలని హోంమంత్రి వంగలపూడి అనితను కోరినట్లు ఆయన తెలిపారు.

## మీ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీలను అడగండి

### – ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** జగన్‌మోహన్‌రెడ్డి మీ పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను అడగండి మీరు ఎందుకు ఓడిపోయారో చెబుతారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి అన్నారు.

బుధవారం నగరంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని 12,918 గ్రామాల్లో ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీలకు కనీస గౌరవం ఇవ్వకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వ నిధులను దారిమళ్లించిన మీకు ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం చేసిన తప్పులను విస్మరించి ఎన్నికల్లో ఓటమికి ఈవీఎంల పాత్ర ఉందని అనుమానం వ్యక్తం ఆశ్చర్యకంగా ఉందన్నారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆత్మ పరిశీల చేసుకోవాలన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్ట్‌లో ఘనంగా ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం



**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామం లోని గిరిజన గురుకుల ప్రతిభాపాఠశాలలో బుధవారం రోజున ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం ను ఘనంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.జి.కిషోర్ బాబు అధ్యక్ష్యతన వహించగా, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డాక్టర్. షహనాజ్ మరియు డాక్టర్ ఆర్. శ్రీవాణి పాల్గొని సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి అనేది జన్యుపరమైన లోపం వలన సంక్రమిస్తుందని దానిని గుర్తించడానికి ప్రతి ఒక్కరు రక్తపరీక్ష ద్వారా నిర్థారణ అవుతుందని, అదే విధంగా ఈవ్యాధి సంక్రమించిన రోగులకు రక్తహీనత సమస్యతోపాటుగా, కాళ్ళవాపులు మరియు నొప్పిరావడం, రక్తం గడ్డకట్టడం, అలాగే తరచుగా జ్వరం వతో బాధపడు తారని తెలియజేశారు. ఈ వ్యాధితో బాధపడేవారు ఎలాంటి నివారణ చర్యలు పాటించాలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. రు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. జి. కిషోర్ బాబు మాట్లాడుతూ సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి ద్వారా విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండటంతోపాటు గిరిజన సమాజంలోని ప్రజలకు వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్ కె. షాహిన్, ఆశా నోడల్ ఆఫీసర్ ఎమ్. సుబాషి ఎయన్ఎమ్ జి. భాగ్యలక్ష్మి మరియు ఆశావర్కర్స్, విద్యార్థులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న దృశ్యం

### నిరుద్యోగ యువత

## స్వయం ఉపాధి మార్గాలను కూడా ఎంచుకోవాలి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి మార్గాల వైపు కూడా దృష్టి సారించాలని ఆళ్లగడ్డ టీడీపీ నాయకులు చింతకుంట శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలో కొందరు నిరుద్యోగులు స్థాపించిన ఆటోమొబైల్స్ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన భాషా, షరీఫ్, రసూల్ రఫీ తదితర యువత తమ కాళ్ళ మీద తాము నిలబడుతూ ఆటోమొబైల్స్ దుకాణాన్ని ఏర్పాటు చేయడం నిజంగా ఎంతో గర్వకారణ మన్నారు.ఈ యువతను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని శ్రీనివాసరెడ్డి సూచించారు. స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకున్న వారికి టీడీపీ ప్రభుత్వం కూడా అండగా నిలుస్తుందని.. నిరుద్యోగులకు రుణాలు ఇచ్చి వారిని స్వయం ఉపాధి మార్గాల వైపు నడిపించేందుకు పలు బ్యాంకులు కూడా ముందుకు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఆటోమొబైల్స్ వాటర్ వాష్ ప్లాంట్ లను ఏర్పాటు చేసిన యువకులను టిడిపి నేత శ్రీనివాస రెడ్డి అభినందించారు.

### హేమచంద్రారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి

## అరెస్టు చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ చైర్మన్ శ్రీఆములు, నవ్యాంధ్ర విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యస్వామి డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. హేమచంద్రారెడ్డి గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ సొమ్ము దాదాపు రూ.200కోట్లు దోచుకతిన్నారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో తన బినామీలను పెట్టుకొని అక్రమ సంపాదనకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై నారాలోకేష్‌కు లక్ష పోస్టు కార్డుల ఉద్యమం, లక్ష ఎస్ఎంఎస్‌ల ద్వారా ఫిర్యాదు చేస్తామన్నారు. రాజన్న, లక్ష్మణ్, చిన్న, దివాకర్ పాల్గొన్నారు.

## శ్రీశైలం సున్నిపెంటలో ప్లాస్టిక్ నిషేధం



**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా శ్రీశైలంలో ప్లాస్టిక్ వాడకాన్ని ప్లాస్టిక్ నిషేధానికి స్వచ్ఛందంగా సహకరించాలని అటవీశాఖ ఫీల్డ్ డైరెక్టర్ మూర్తి దేవస్థానం అధికారులు స్దానికులను భక్తులకు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ నిషేధంపై స్దానిక అటవీశాఖ సైన్స్ ల్యాబ్ లో బుధవారం అధికారులతో స్దానిక వ్యాపారస్తులతో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీశైలంలో ఇప్పటికే గత కోన్ని రోజులుగా ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను నిషేదించారు. వాటర్ బాటిళ్ల అమ్మకాలను పూర్తిగా నిలిపివేశారు. శ్రీశైలంలో పర్యావరణాన్ని పచ్చదనాన్ని కాపాడాలాని అడవి జంతువుల రక్షణకు అందరు సహకరించాలని ఫీల్డ్ డైరెక్టర్ మూర్తి దేవస్థానం అధికారులను వ్యాపారస్తును కోరారు ఇప్పటికే పలు కంపెనీల వాటర్ బాటిళ్లను క్షేత్రంలోని దుఖాణాలలో అమ్మకాలు నిలుపుదల చేశామని తెలిపారు. మే ఒకటవ తేదీ నుంచి పూర్తి స్థాయిలో శ్రీశైలం మండలం మొత్తంలో కూడ ప్లాస్టిక్ వాటర్ బాట్లను అమ్మకూడదు అని వ్యాపారస్తులను కోరారు ఇప్పటి వరకు ఉన్న వాటర్ బాటిళ్ల స్టాక్ ఉన్నంత వరకు మాత్రమే సేల్ చేసుకోవాలని ఇప్పటి నుంచి ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను క్షేత్ర పరిధిలోకి అనుమతించమని వారికి వివరించారు. శ్రీశైలం క్షేత్ర పరిధిలో పూర్తిగా మే ఒకటి నుంచి ప్లాస్టిక్ వస్తువులను నిషేదిస్తున్నట్లు సమావేశంలో మాట్లాడారు స్థానిక ప్రజలు భక్తులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కొక్కటిగా శ్రీశైలంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి నిషేదిస్తామని వెల్లడించారు. ఇక నుంచి వాటర్ బాటిళ్లను గాజు సీసాలలో మాత్రమే వినియోగించాలి అని చర్యలు తీసుకున్నామని సమావేశంలో మాట్లాడారు శ్రీశైలం నల్లమల అడవులలో ఉండటంతో అడవి జంతువులకు వన్యప్రాణులకు ప్లాస్టిక్ వస్తువుల వల్ల హాని కలుగుతుందని పర్యావరణాన్ని కాపాడాలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు ఈ సమావేశంలో స్దానిక వ్యాపారస్తులు అటవీశాఖ అధికారులు ఆత్మకూరు డిఎఫ్ఓ సాయిబాబా, మార్కపూరం డిఎఫ్ఓ వీగ్నేష్ అప్పావ్,శ్రీశైలం రేంజర్ నరసింహులు సెక్షన్ ఆఫీసర్ మదన్ కుమార్ సిబ్బంది దేవస్థానం అధికారులు ఈఈ రామకృష్ణ, సిఎస్ఓ అయ్యన్న, రెవిన్యూ ఎఈఓ, మల్లికార్జున రెడ్డి,ఆత్మకూరు ఆర్డీవో ఎం.దాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2047 నాటికి సికిల్ సెల్

# అనీమియా వ్యాధి నిర్మూలన మిషన్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ సికి ల్ రక్తహీనత అనీమియా దినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీరామకృష్ణ పీజీ డిగ్రీ కళాశాల ఎస్‌బీఐ కాలనీలో నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రపంచ సికిల్ సెల్ అనీమియా దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డాక్టర్ లలిత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా లలిత మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా గురించి మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయో వివరించారు. రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కళ్లు పసుపు రంగంలోకి మారడం, తీవ్రమైన ఒళ్లు నొప్పులు, కీళ్ళ నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుందన్నారు. శివప్రసాద్ మాట్లాడుతూ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ తల్లిదండ్రులకు వ్యాధి లక్షణాలు ఉన్నాయో లేదో పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం అవగాహన పోస్టల్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వైద్యులు జగదీష్ చంద్రరెడ్డి, కాంతారావు, సునీత, ప్రసన్నలక్ష్మి, భరత్ పాల్గొన్నారు.



అనీమియా వ్యాధి నిర్మూలన వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

# రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



రాహుల్ గాంధీ జన్మదినాన్ని కేక్‌కట్ చే స్తున్న డీసీసీ అధ్యక్షులు లక్ష్మీనరసింహ యాదవ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్‌గాంధీ 54వ జన్మదిన వేడుకలు పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం నంద్యాల చెక్‌పోస్టు దామోదం సంజీవయ్య భవన్‌లో కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మీనరసింహ యాదవ్ కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో, కాంగ్రెస్ పార్టీ గణనీయంగా పంచుకుందని దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కుటుంబంకు 240సీట్లు రావడం హర్షణీయమన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుని 300కు పైగా సీట్లు సాధించి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. ఇండియా కూటమి 30 సీట్లు సాధించి ఉంటే ఈ రాష్ట్రానికి మొట్టమొదటి సంతకం ప్రత్యేక హోదా పైన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజి రైతులకు రుణమాఫీ జరిగి ఉండేదని అన్నారు. ఈదేశంలో ప్రతి ఒక్కరికి ప్రేమను, స్వేచ్ఛను సమానత్వాన్ని ఇవ్వాలన్నదే రాహుల్‌గాంధీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, జాకీర్ హుసేన్, బోయ రమణ, ఆసిఫ్ ప్రసాద్, అమర్‌నాథ్ యాదవ్, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# దొర్నిపాడు మండలాన్ని ఆకస్మీక తనిఖీ చేసిన జే.సి

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడును నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అకస్మిక తనిఖీ నిర్వహించారు. గురువారం దొర్నిపాడు మండలానికి కేంద్ర కరువు బృందం రాక సందర్భంగా పలు శాఖలకు సంబంధించి పర్యవేక్షించడం జరిగింది. అనంతరం గ్రామ సచివాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జే.సి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్‌లో నెలకొన్న 2023 – 2024 కరువు పరిస్థితులను తెలుసుకునే నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇంటర్ మినిస్ట్రీరియల్ టీం నేడు మండలంలో విస్తృతంగా పర్యటించనున్నారని అందరూ సరైన నివేదికలతో ఉండాలని మండల వ్యవసాయ అధికారి సునీతకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎ.వొ మురళీ క్రిష్ణ, డి.హెచ్.వొ నాగరాజు, ఎ.డి.ఎ సుధాకర్, మండల వ్యవసాయ అధికారిని సునీత, వెటర్నరీ ఎ.డి.ఎ కొండారెడ్డి, వెటర్నరీ డాక్టర్ పావని, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎ.ఇ సుప్రియ, ఎంపీడీవొ సుబ్బారెడ్డి, వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.



వ్యవసాయశాఖ అధికారులతో జే.సి రాహుల్ కుమార్ రెడ్డి

# మోడీ ప్రభుత్వం తెరచాపలేని నావలాంటింది

## – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాబురావు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కేంద్రంలో ఏర్పడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం తెరచాపలేని నావ లాంటిందని, ఏ క్షణాన కూలుతుందో ఎవరికి తెలియదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు ఎద్దేవా చేశారు. బుధవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలను నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ రాహుల్‌గాంధీతోనే సాధ్యమన్నారు. భారత్ జోడో యాత్ర పేరుతో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్‌గాంధీ మాత్రమేనన్నారు. అనంతరం కేక్ కట్ చేసి రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు సుధాకర్‌బాబు, దామోదరం రాధాక్రిష్ణ, ఉండవల్లి వెంకటన్న, జాన్‌విల్సన్, పీజీ నరసింహులుయాదవ్, రామాంజనేయులు, అనంతరత్నమాదిగ, బతుకన్న, వెంకటరెడ్డి, పోతుల శేఖర్, సత్యనారాయణగుప్త, చంద్రశేఖర్, లాజరస్, అమనుల్లా, సుబ్రమణ్యం, అభినాయుడు, అబ్దుల్‌హై, జాన్‌సదానందం, షేక్‌ఖాద్రిషాపా, షేక్‌ఖాజాహుసేన్, సత్యరాజు, బజారన్న, సాంబశివుడు, బాలన్న, ఆనందం, ప్రతాప్, వెంకటలక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరిస్తున్న పవన్ కళ్యాణ్

## సంబరాలు చేసుకున్న నాయకులు, కార్యకర్తలు

**కల్లూరు మేజర్ న్యూస్ :** పవన్ కళ్యాణ్ బాధితులు స్వీకరించిన సందర్భంగా జనసేన టిడిపి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. బుధవారం స్థానిక శరీరనగర్ జనసేనకార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు, టిడిపి కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, కేక్ కట్ చేసినాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో నాగ మద్దిలేటి, బి గంగాధర్, తిరుమలేష్, 29వ వార్డు ఇన్చార్జ్ షబ్బీర్, 31 వ టిడిపి నాయకులు గుణంపల్లి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కోడుమూరులో కేంద్ర కరువు బృందం పర్యటన



**కోడుమూరు,మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా కోడుమూరు లో కేంద్ర కరువు బృందం సిపి రావు,అరుణ్ కుమార్,ఆశిష్ పాండే సభ్యులు బుధవారం పర్యటించారు. ఎంపిడిఓ కార్యాలయంలో రబిలో సాగు చేసిన రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రబి సాగులో చేసిన జొన్న,పప్పుశనగ పంటలు వేసిన రైతులు సకాలంలో వర్షాలు లేక నష్టపోయామని కేంద్ర కరువు బృందం తో రైతులు మొరపెట్టుకున్నారు. దింతో కేంద్ర బృందం రైతులకు నష్టపరిహారం తో పాటు రైతులకు సబ్సిడీ విత్తనాలు అందిస్తామని కేంద్ర కరువు బృందం సభ్యులు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధికారిని వరలక్ష్మి, వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా, కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్, విశ్వనాథరెడ్డి సీతారాముడు, లక్ష్మన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా

# మల్లన్నకు మొక్కులు తీర్చుకున్న నాయకులు

**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** శ్రీశైల మహాక్షేత్రంలోని ఆలయం ముందు భాగం లో ఉన్న గంగాధర మండపం వద్ద బుధవారం రోజున టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు మల్లన్నకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నేడు సచివాలయం లో భాద్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మల్లన్న కు 101 టెంకాయలు సమర్పించాం అంజి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిశెట్టి సుబ్బరాయుడు, రామ్ మోహన్, గిరిధర్, సుధాకర్, రాంబాబు, కేశవులు, గిరిజా శంకర్, మణికంఠ, దేవరాజు, మల్లికార్జున, పవన్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ మండపం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి



మాట్లాడుతున్న శెట్టి విజయకుమార్, సంజీవనాయుడులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం అనుబంధంగా కళ్యాణ మండపం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని అధ్యక్షులు శెట్టి విజయకుమార్, ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ, ఇప్పటికే రూ.40 లక్షలతో ఎకరా స్థలాన్ని కొనుగోలు చేశామని అన్నారు. దాతల సహాయంతో రూ.30 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. ఎకరా పొలంలో కళ్యాణ మండపం నిర్మాణం చేపడతామని, కళ్యాణ మండపం అభివృద్ధికి సెంటు 40 వేల చొప్పున ఇచ్చిన దాతల పేర్లను సత్రంలో ప్రచురిస్తామని అన్నారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా కళ్యాణ మండపం నిర్మాణానికి పూనుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

సూర్య



# పత్తి పంటకు దోమ పోటు -ఆందోళనలో పత్తి రైతులు

**ముందు జాగ్రత్తతో పత్తి పంటలో ఎర్రతెగులు పచ్చదోమ నివారణ సాధ్యం**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** బావులు బోర్ల కింద ముందుగా సాగు చేసిన పత్తి పంట కుపచ్చదోమ,ఎర్రదోమతెల్లదోమ, ఎర్రనల్లి, తామర పురుగు సోకింది. దీంతో పత్తి సాగురైతులే ఆందోళన చెందుతున్నారు. కష్టపడి సాగు చేసి పంటలకు చిడపీడలు సోకడం రైతులకు ఇబ్బందిగా మారింది. ముందు జాగ్రత్తలు తీసుకుంటు ఎర్రతెగులు, పచ్చదోమ నివారణ సాధ్యం అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతున్నారు. జిల్లాలో చాల ప్రాంతాలలో ఎండ వేడిమికి పత్తి పంటకు ఎర్రతెగులు, పచ్చదోమ సోకి పంట దెబ్బతింటుంది. ఎమ్మిగనూరు డివిజన్లో ఇప్పటి వరకు అత్యధికంగా 12వేల హెక్టార్లలో పత్తి పంట సాగు అయిందని తెలిపారు. అయితే దాదాపు వెయ్యి ఎకరాల పైగానే ఎండవేడిమి తాళలేక పంట కు పచ్చ దోమ, ఎర్రదోమ



ఎర్రతెగులు సోకిన పత్తి పంట

తెల్లదోమ, ఎర్రనల్లి, తామర పురుగు, ఎర్రతెగులు సోకిందని చాల మంది రైతులు ఆవేదన చెందుతున్నారు. వీటి నివారణ కోసం 14:0-35 మంద నేను ఒక లీటర్ నీటికి 5గ్రాములు కలుపుకొని సాయంత్రం వేళలో పిచికారి చేసుకోవాలని ఈ పిచికారి తరువాత ఐదు రోజులకు ఫార్ములేషన్ 4లేదా ఫార్ములేషన్ 6 లను ఒక లీటర్



పంటకు పచ్చ దోమ సోకిన దృశ్యం

నీటికి 5గ్రాములు కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు. అలాగే రసం పీల్చే పురుగులైన పచ్చదోమకు ఇమిడా క్లోప్రిడ్ 0.3 మిల్లీలీటర్లుకు ఒక లీటర్ నీటిలో కలిపి సాయంత్రం వేళలో పిచికారి చేయాలని కోరారు. దీంతో పురుగు నివారణ అవుతుందని రైతులు ఈ సూచనలు పాటించాని కోరారు.

# ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అకౌంట్స్ సమర్పించాలి

**– జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వ్యయపరిశీలకులకు పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోటీ చేసిన అభ్యర్థులు తుది అకౌంట్స్ సమర్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై పార్టీల ప్రతినిధులతో, ఏవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో చివరి అడుగు ఉందని, ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి వ్యయ ఖర్చుకు సంబంధించి తుది అకౌంట్స్ వ్యయ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 28వతేదీన వ్యయ పరిశీలకులు వస్తారని, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల అకౌంట్స్‌ను పరిశీలిస్తాన్నారు. అందరూ అభ్యర్థులు అకౌంట్స్ పరిశీలన పూర్తి చేసుకొని ఈ నెల 25వతేదీ లోపల సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ ఆఫీసర్ రమేష్‌బాబు, డీసీవో రామాంజనేయులు మాట్లాడుతూ పోటీ చేసిన అభ్యర్థులందరూ నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు చేసిన ఖర్చులన్నీ వివరంగా అనగా బహిరంగ సభలకు సంబంధించి, ర్యాలీలకు సంబంధించి, జెండాలకు సంబంధించి ఖర్చు చేసిన వివరాలన్నీ అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ ఆఫీసర్లకు ఖర్చు చేసిన ప్రతి రసీదులో అభ్యర్థి సంతకం కలిసి రసీదులను సమర్పించాలన్నారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చినటువంటి పేడ్‌న్యూస్‌ను రేట్ కార్డు ప్రకారం చేసిన ఖర్చును ఎక్స్పెండేచర్ పద్దు కింద చూపించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వ్యయ అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కింద పడి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** కర్నూలు నగరం లోని నరసింహారెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న సూర్య ప్రకాశ్ రెడ్డి,సురేఖ దంపతుల కుమారుడు ఆకాష్ రెడ్డి 20 సంవత్సరాలు ప్రమాదవశాత్తు నాలుగవంతస్తు నుండి కింద పడి మృతి చెందాడు. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పుల్లారెడ్డి కాలేజీలో ఇంజనీరింగ్ బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న ఆకాష్ రెడ్డి నర్సింగరావుపేటలో నాలుగో అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. బుధవారం అపార్ట్మెంట్లో గోడపైన కూర్చుని



ఉన్న ఆకాశ రెడ్డి ప్రమాదవశాత్తు పై నుంచి కిందపడి తీవ్ర గాయాల పాలయ్యారు. ఇది గమనించిన తల్లి బంధువులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్ తెలిపారు. సూర్య ప్రకాష్ రెడ్డి సురేఖ దంపతులకు ఒక్కడే కుమారుడైన ఆకాష్ రెడ్డి చనిపోవడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. కుమారుడిని చదువుకోసమే దేవనకొండ మండలం నుంచి వచ్చి ఇక్కడే జీవనం కొనసాగిస్తు కుమారుని చదివించుకుంటున్నామన్నారు. ఉన్న ఒక కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోధనలు అ ప్రాంతంలో మిన్నంటాయి. తల్లి సురేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని రెండో పట్టణ పోలీసులు తెలిపారు.

# రైతుల సమస్యలను కేంద్రానికి నివేదిక ఇస్తాం..

**కేంద్ర కరువు పరిశీలకులు చిన్మయ్ గోట్ మర్..**

**ఎకరాకు 10 వేలు పరిహారం అందించాలి..రైతు సంఘం నాయకులు..**

**ఆలూరు,మేజర్ న్యూస్ :**
గత ఏడాది రబీలో వేసిన శనగ,జొన్న ఇతర పంటలు వర్షాలు లేక దిగుబడి రాలేకపోవడంతో రైతులు చాలా నష్టపోయారు.అయితే కేంద్ర ప్రభుత్వం రబీలో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయడానికి ప్రత్యేక అధికారులు ను నియమించి నా వారు పర్యటించేసరికి ఆలస్యం కావడంతో ఎన్నికల కోడ్ అమ ల్లోకి వచ్చింది.దీంతో కరువు బృందం ఎన్నికల అనంతరం అనంతపురం,కర్నూల్‌జిల్లాలో పర్యటించడానికి కరువుబృందం రావడంతో బుధవారం ఆలూరు పట్టణంలో ఏడిఏ సునీత ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కేంద్ర కరువుబృందం పరిశీలకులు చిన్మయ్ గోట్ మర్ సభ్యులు ఆశిష్ పాండే,అరవింద్ కుమార్,సోని లకు కర్నూల్ జేడీఏ వరలక్ష్మివారికిపూలమొక్కలుఇచ్చిస్వాగతం పలికారు. అనంతరం వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అనంతపురం నుండి భూములను చూస్తూ వచ్చామని రబీలో వర్షాలు లేక పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని నివేదికను కేంద్రానికి పంపిస్తామని అన్నారు. అలాగే జిల్లాలో ఆయా మండలాల్లో జరిగిన పంటనష్ట నివేదికను వారికి వివరించారు. అనంతరం రైతు సంఘం నాయకులు నారాయణ రెడ్డి,రామకృష్ణ,బెంగుళూర్ కిషోర్ లు మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ లో పంటనష్ట పరిహారం ఎకరాకు 4 వేలు అందించారని ఎకరాకు 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో తుగ్గలి,కర్నూల్ మండలాలను కూడా కరువు మండలాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.వర్షాధారం తో రైతులు పంటలు సాగుచేస్తున్నారని ఇక్కడ ప్రతిఏటా కరువు వస్తుందని అన్నారు.చాలా మంది రైతులు హైదరాబాద్,బొంబాయి, బెంగుళూర్ పట్టణాలకు వలస వెళ్తున్నారని కావున వలసల నుండి కాపాడాలంటే వేదావతి,నగరడోన రిజర్వాయర్ లు నిర్మించాలని వారు కోరారు.రైతుల విన్నపాన్ని కేంద్ర మంత్రులకు తెలియచేస్తామని కరువుబృందం అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ, వ్యవసాయ అధికారులు వెంకటేష్ గౌడ్,అక్బర్ భాష,నరేంద్ర కుమార్,శివశంకర్,జయలక్ష్మి, ఆనంద్,అల్లి పీరా,దేవ భూషణ్ కుమార్,మంజు,మధు,పంచాయతీ కార్యదర్శిరాజు, వెంకట్,రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, రామకృష్ణ,హనుమంతు, నారాయణ స్వామి,రైతులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు. కార్యకర్తలకు అండగా ఉంటాం



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చింది కదా అని టిడిపి నాయకులు కార్యకర్తలు కాని వైసిపి నాయకులు. కార్యకర్తలు అధిక జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి లుఅన్నారు. బుధవారం పెద్దకడుబూరు లో వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో వైసిపి వైసిపి నాయకులు. కార్యకర్తలు అధికారంకోల్పోయామని ఏ ఒక్కరు నిరాశకు గురికావాల్సిన అవసరం లేదని నాయకులు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అటు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. వై. ప్రదీప్ రెడ్డితో పాటు తాము కూడా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. అలాగే గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా కార్యకర్తలు తమ దృష్టికి తీసుకురావాలని అంతేకాకుండా వారి యొక్క సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు చెప్పారు. టిడిపి ఇచ్చిన హామీలను పార్టీలకు అతీతంగా పథకాలు ప్రజలకు సక్రమంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని చెప్పారు. ఈ సమావేశంలో వైసిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. చిన్నారెడ్డి.ముక్కరన్న హనుమాపురం ఈరన్న. దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్. బోగ్గుల అర్లప్ప. తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సహకార సంఘంలో సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రైతులు తప్పని సరిగా తమ సమీపంలోని సింగిల్ విండో (పరపతి సహకారం సంఘం)లో తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని హెచ్ కైరవాడి సహకార సంఘం సీఈవో గోపాల్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సహకార సంఘలోరుణం తీసుకున్న ప్రతిరైతు తమ సభ్యత్వంను రెన్యువల్ చేసుకోవాలన్నారు. రెన్యువ ల్ చేసుకుంటే రైతుకు సంబందించిన వివరాలు ఆన్లైన్లో పొందుపరచబడతాయిని తెలిపారు. సభ్యత్వం యదావిధిగా కొనసాగాలంటే రైతుకు సంబందించిన పట్టదారు పాస్పుసకం, ఆధార్కార్డుజీరాక్స్,పాన్కార్డు జీరాక్స్‌లతో పాటురెండుపాస్పోటోలను సహకార సిబ్బందికి అందజేయాలని కోరారు. ఆధారాలను అందజేసిన రైతులకు కేంద్రరాష్ట్ర ప్రభ సత్వాల సబ్సీడీ వర్తిస్తుందని కావున ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు బరగొడ్ల హుస్సేన్ బాషా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ 54వ



జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హుస్సేన్ బాషా మాట్లాడుతూ బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎదిరించే ధీరుడు రాహుల్‌గాంధీమాత్రమేనని పేర్కొన్నారు. అనంతరం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహులు, సంజీవ్ కుమార్, వరుణ్, మహబూబ్ భాషా, శ్రీనివాసులు, హరుణ్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును రెన్యువల్ చేసుకోండి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఓటు హక్కు ఉన్న ప్రతి రైతు సొసైటీలో రెన్యువల్ చేసుకోవాలని సొసైటీ సీఈవో మహబూబ్ మియా తెలిపారు. తమ సొసైటీలో ఉన్న రైతులు వివరాలను సమర్పించాలని కోరారు.రైతు సోదరులు చాగలమరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘమునందు ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి రైతు వారి యొక్క ఆధార్ కార్డు మరియు పాన్ కార్డు మరియు పొలం పాస్ బుక్ జిరాక్స్ రెండు ఫోటోలు మొబైల్ నెంబరు చాగలమరి సొసైటీ ఆఫీస్ నందు ఇవ్వవలసినదిగా చాగలమరి సొసైటీ సీఈవో కే హుస్సేన్ మియా తెలిపారు.సొసైటీలను కంప్యూటరికరణ చేయుచున్నందున పైన కనపరిచిన సమాచారాన్ని ఈ నెల 30 తేదీ లోపల ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

# జోనల్ స్కేటింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఈ నెల 21 నుంచి 24వతేదీ వరకు తిరుపతి నగరంలో జరుగబోయే జోనల్‌స్థాయి స్కేటింగ్‌పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా స్కేటింగ్ సంఘం ఉపాధ్యక్షుడు సునిల్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికన క్రీడాకారులను ఆయన స్కేటింగ్ రింక్‌లో అభినందించారు. జయంత్, శృతిక్, మాన్విశ్రీ, సాహితీ, జశాంక్‌ఆర్య, సాయిదత్తేస్‌లు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అబుబాకర్, స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలపరిధిలోనిచిన్నతుంభళం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతు న్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులు వీరేష్ గౌడు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఉమారాజేశ్వరమ్మ ఆధ్వర్యం లో జిల్లా టీడీపీ మహిళా నాయకురాలు మాజీ ఎంపిపినరవ శశిరేఖ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూపాఠశాలలో పేదవిద్యార్థులు పాఠ్యపుస్తకాలు కొనుగో లు చేయలేని స్థితిలో ఉన్న నిరుపేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పాఠ్యపుస్తకాలు సరఫరా చేసి విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగు తుందని. విద్యార్థులు కూడా చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగాలనిఅంతే కాకుండా పాఠశాలకు ఉపాధ్యాయులు వారి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అమె విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న స్పందన హొటల్ యజమాని హరి



బాధితునికి పర్సును అప్పజెప్పిన పోలీసులు, స్పందన హొటల్ యజమాని

**పాణ్యం,మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ మండలం, కోటక్ కందుకూరు గ్రామానికి చెందిన పార్శ నరసయ్య, తన భార్య పిల్లల తో బేతంచర్ల లోని కస్తూరిబా పాఠ శాలలో పిల్లలకు చేర్పించడానికి వెళుతూ మార్గమధ్యంలో పాణ్యం హైవేలో ఉన్న స్పందన హొటల్ నందు ఉదయం అల్పాహారం చేసి తమ భార్య పర్సు మర్చిపోయాడు. ఆ పర్సులో రూ. 15వేలు నగదు, సెల్ఫోన్ ఉన్నవి. ఆ పర్సును గమనించిన స్పందన హొటల్ యజమాని హరి ఆ పర్సును స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్పడం జరిగినది. పర్సు మర్చిపోయిన పార్శ నరసయ్య హొటల్ యజ మానిని నేనేమైనా ఇక్కడ పర్సు మరిచిపోయానా అని అడగగా ఆ హొటల్ యజమాని హరి అవును అని చెప్పి. ఆ పర్సును స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పజెప్పినట్లు తెలిపాడు. అతనిని పిలుచుకుని వెళ్లి పోలీస్ స్టేషన్ లోని పర్సును అప్పజెప్పడం జరిగినది. బాధితుడు ఆ పర్సులో తమ నగదును చూసుకొని కరెక్ట్ గా ఉంది అని చెప్పడం జరిగినది. బాధి తుడు హొటల్ యజమాని హరికు, పోలీస్ సిబ్బందికి, ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేశాడు. హరి మంచితనానికి, పోలీసులు, ప్రజలు అభినందించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసిన ధర్మవరం సుబ్బారెడ్డి



**డోన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు భాధ్యతలు చేప్పటిన సందర్భంగా అమరావతి లో బుధవారం రాష్ట్రరోడ్లు మరియు భవనాలు శాఖా మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డితో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలసి చంద్రబాబును శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు.

## సిలికాన్ అనిమీయా వ్యాధుల పై అవగాహన

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని డి వనిపెంట పంచాయతీ పరి ధిలోని చెంచుగూడెం గ్రామంలో బుధవారం సిలికాన్ అనీమియా వ్యాధులపై ఆలమూరు సెక్టార్ పరిధిలోని ముత్యాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేయుచున్న ఆరోగ్యవిస్తరణ అధికారి వెంకటేశ్వర్లు మరియు సుబ్బరాయుడు మాట్లాడుతు అనిమీయ వ్యాధి అంటు రోగం కాదని కెవలం తల్లి దండులు నుండి జన్యుపరింది సంక) విస్తుంది. ఈ వ్యాధి వచ్చిన వ్యక్తికి రక్త హీనత, కాళ్ళు పసుపురయ లోకి పూరడం విపరీతమైన వళు ్ళ కొప్పులు అలసట మొదలగునవి సంభవించును. కావున గూడెం ప్రజలందరం 0- 40 సంవత్సరాలు వున్న ప్రజలందరం రక్త పరీక్ష చేయించుకోవరం ద్వారి ఈ వ్యాధిని గుర్తించ వచ్చు. ఇది ప్రభుత్వమె ఉబితంగా చేయడం జరగుతుంది అన్నారు. అలాగే చాగలమర్రి లోని 13వ సచివాలయ పరిధిలో చాగలమర్రి వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ సూపర్వైజర్ రామలింగారెడ్డి, సిబ్బంది సురేంద్ర, గార్లెట్లు వ్యాధులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటమ్మ సంధ్య, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.




# వంకను కబ్జా చేసి పూడ్చేసిన రైతులు

**రైతుల పొలాల్లో వంక నీరు..**
**గ్రామంలోకి ప్రవహిస్తున్న వరద నీరు...**
**రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు వీలుకాక ఇబ్బందులు.**



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :**గ్రామం గ్రామం ఏర్పడిన తర్వాత వంకలు వాగులుపొలాలు, వాటికివెళ్లేదారులు సర్వసాధారణంగా ఉంటాయి. గ్రామానికి సమీపంలో వంకలు, వాగులు ఏర్పడి వాటి పల్లపు ప్రదేశాల వెంబడి వరద నీరు, గ్రామంలో డ్రైనేజీ నీరు ఇతర నీరు ప్రవహిస్తుండడం సర్వ సాధారణం అయితే మండలంలోని డి కొత్తపల్లి గ్రామంలో సమీపంలోని వంక ఉంది. ఆ వంక గ్రామం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు కొనసాగుతుంది. అయితే కొందరు కొంత పొలం కలిసి వస్తుందని వంకను చదును చేసి వ్యవసాయ భూమిగా మార్చడంతో, సుమారు 20 కిలోమీటర్ల దూరం నుండి వర్షపు నీరు ఈ వంక గుండెనే ప్రవహించాల్సి ఉంది. వంకను పూడ్చివేసి వ్యవసాయ భూమిగా చేస్తున్న కొందరు చేయడంవల్ల గ్రామం లోకి వరద నీరు ప్రవహించి లోతట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్నాయి. దీంతో అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉంది. ఉదృతంగా వరద నీరు రావడంతో ఇరుకుగా ఉన్న పొలాల రాస్తా వెంబడి వరద నీరు పోవడంతో రాకపోకలు కూడా స్పందించాయి. ఈ రస్తా వెంబడి రైతులకు వందలాది ఎకరాల పొలం ఉన్నందున వ్యవసాయం సాగు చేసుకునేందుకు కష్టంగా ఉందని గ్రామంలో రైతులు వాపోతున్నారు. వంక స్టలాలను కబ్జా చేసిన రైతులను గుర్తించి వంక ప్రవహించే స్ధానంలోనే మీరు పోయే విధంగా చేస్తే తప్ప పొలాలు సాగు చేసుకోలేమని వారు వాపోతున్నారు. గ్రామ మ్యాప్ లో వంక ఉన్న ప్రదేశమును గుర్తించి వరద నీరు ఆ ప్రదేశం ద్వారానే మీరు పోయే లాగున ప్రభుత్వం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు

# ఇరిగెల ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిక



**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో ఆళ్లగడ్డ మండలం ఆర్ కృష్ణాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వీరికి ఇరిగెల రాంపుల్లారెడ్డి కం డువా కప్పి స్వాధరంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభు త్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబు నాయుడు ఐదు హామీలపై సంతకాలు చేయడంతో వీరంతా కూటమి ప్రభుత్వము చేపట్టబోతు న్న అభివృద్ధిని ఆకాంక్షించి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఇరిగెల రాంపుల్లా రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి జనసేన పార్టీని ముందుకు తీసుకువెళతామని తెలిపారు.

**జనసేనపార్టీలో :**అక్కమ్మ గారిబాలయ్య,అక్కమ్మగారి బాలచంద్రుడు, కిన్నెర రవి, కిన్నెర చిన్న ఓబులేసు, టంగుటూరు నరసింహుడు, కిన్నెర చిన్న ఓబులేసు, చింతల ఈతకు, దాసు, కిన్నెర పెద్ద ఓబు లేసు, మల్లెపల్లె బాలు, మల్లెపల్లె మధు, కొమ్ము చిన్న ఓబులేసు, కొమ్ము పెద్ద ఓబులేసు, కిన్నెర బండి ఓబులేసు తదితర నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆర్ కృష్ణాపురం గ్రామ జనసేన పార్టీ నాయకులు దాది రాముడు, కిట్టయ్య, దాది చిన్న రాములు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అఖిలప్రియను కలిసిన అధికారులు, అనధికారులు



ఎమ్మెల్యే అఖిలప్రియ ను కలిసిన ఆళ్లగడ్డ న్యాయవాదులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను పలువురు అధికారులు, అనధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియో జకవర్గంలోని ఆయా మండలాల నుండి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, అంగన్వాడీ వర్కర్లు, న్యాయవాదులు, మీసేవ కేంద్ర నిర్వాహకులు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆమెకు శుభాకాంక్షలు తెలియజే శారు. అహోబిల మఠం తరపున ఆలయ ప్రధానార్చకులు వేణుగో పాల ఆచార్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను కలిసి ఆమెకు ఆశీర్వాదం అందజేశారు. స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఆళ్లగడ్డ అడ్వకేట్స్ అసోసియేషన్ తరపున అధ్యక్ష ఉపాధ్యక్షులు రమణయ్య, మురళీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ రావు, సీనియర్ న్యాయవాదులు సుబ్బరామిరెడ్డి, లక్ష్మిరెడ్డి నరసింహారెడ్డి, శ్రీనివాసులు తదితర న్యాయవాదులు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సస్పెన్షన్ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనారోగ్య కారణాలతో హాజరుకాకపోవడం వల్ల సస్పెన్షన్‌కు గురైన ఉపాధ్యాయు లు, ఉద్యోగుల సస్పెన్షన్ ఉత్తర్వులను సత్వరమే ఉపసంహరించుకోవా లని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైఖ్య ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎస్.గోకారి, జనరల్ సెక్రటరీ తిమ్మప్ప, సభ్య సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో డీఆర్వో మధుసూదన్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందుకు డీఆర్వో స్పందిస్తూ సస్పెన్షన్ ఉత్తర్వులపై చర్చించేందుకు కలెక్టర్‌తో సమావేశం ఉండాల్సి ఉందని, అయితే కలెక్టర్ విజయవాడ వెళ్లారని, వచ్చిన వెంటనే రెండురోజుల్లో సస్పెన్షన్ ఉత్తర్వులు ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయా సంఘాల నాయకులు రంగన్న, మారియానం దం, సేవాలాల్ నాయక్, భాస్కర్, మహమ్మద్‌రఫిక్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## క్రమం తప్పకుండా టీకాలు వేయాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని రాజీవ్‌నగర్‌సచివాలయంలో జ రుగుతున్న టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం వ్యాక్సినేషన్ రికార్డులను, రిపోర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలోని అర్హులైన గర్భివతులకు, చిన్నారులకు సమయానుసారంగా వ్యాక్సిన్లు ఇవ్వాలన్నారు. ఎంఆర్1,2 వ్యాక్సిన్‌లు 100శాతం పూర్తాఇ చేయాలన్నారు. ఆ వివరాలను ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అనంతరం ప్రపంచ సికిల్ సెల్ అనీమియా అవగాహన దినోత్సవం సందర్భంగా గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ ప్రసాద్, ఆరోగ్య కార్యకర్త, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

గురువారం | 20 జూన్ 2024

# మంత్రి బిసిని కలిసిన ఎవి సుబ్బారెడ్డి



మంత్రి బిసిని కలిసిన ఎవి సుబ్బారెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డిని టిడిపి సీనియర్ నేత ఎవి సుబ్బారెడ్డి



మంత్రిని సన్మానిస్తున్న సర్వేయర్‌సహదేవుడు

మర్యాదపూర్వకంగా కలిశారు. బిసి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటిసారిగా విజయవాడలోని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**మంత్రి ఫరూక్‌ను కలిసిన ఆర్‌డిఒ-సర్వేయర్లు**

న్యాయశాఖమంత్రి ఫరూక్‌ను నంద్యాల ఆర్‌డిఒ మల్లికార్జునరెడ్డి కలిశారు. మంత్రికి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు



మంత్రికి శుభాకాంక్షలు తె లుపుతున్న ఆర్‌డిఒ మల్లికార్జునరెడ్డి

తెలిపారు. అలాగే నంద్యాల నియోజకవర్గంలోని సర్వేయర్లు ఆయనను కలిసి అభినందనలు తె లిపారు. కలిసిన వారిలో మండల సర్వేయర్ సహదేవుడు, ఇర్ఫాన్, తదితరులు ఉన్నారు.

# బనగానపల్లె అభివృద్ధి మంత్రి బీసీతోనే సాధ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధి రోడ్డు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితోనే అభివృద్ధి జరుగుతుందని నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అద్యక్షుడు టంగుటూరి శీనయ్య , టీడీపీ నాయకులు వంగల పరమేశ్వర రెడ్డీలు అన్నారు. బుధవారంనాడు పట్టణంలోని శీనయ్య కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సహకారంతో బనగానపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి పరుగు పెడుతుందని బీసీ జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఇప్పుడు మంత్రిగా ఎంపిక కావడంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బనగానపల్లె నియోజకవర్గంలో బీసీ కుటుంబం గత ఐదు సంవత్సరాలుగా అధికారంలో లేకున్నా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారని ఆ కష్టాన్ని గుర్తించి చంద్రబాబునాయుడు తన క్యాబినెట్‌లో మంత్రిగా అవకాశం కల్పించారన్నారు.



సమావేశంలో మాట్లాడుతన్న టంగుటూరి శీనయ్య

నియోజకవర్గ ప్రజలు బీసీకి మంత్రి పదవి రావడంతో సంతోషంగా ఉన్నారని ఈ ఐదు సంవత్సరాల్లో నియోజకవర్గం అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల భాస్కర్ రెడ్డి, ఆర్.టి నాగిరెడ్డి, బత్తుల బాలిరెడ్డి, ఖాదర్, నాగశేషులు, నాగరాజు, మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు: కమిషనర్



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ భార్గవతేజ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ అధికారులను ఆదేశించారు. బుధవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు, హెల్త్ అసిస్టెంట్లతోపాటు ఇంజనీరింగ్ విభాగాపు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ భార్గవతేజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించాలన్నారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా తమ తమ సచివాలయ పరిధిల్లో ఏఎన్‌ఎంలు పర్యటించాలని, ఎక్కడైనా గుంతలు, టైర్లు, బాటిల్స్, కూలర్లు మొదలైన వాటిల్లో నీళ్లు నిల్వ లేకుండా చూడాలన్నారు. వాటి వల్ల కలిగే అనర్థాలను కలిగే అనర్థాలను పరిసర ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. క్రమం తప్పకుండా రెండు వారాలకు ఒకసారి ప్రతి ఇంటి పారిశుధ్య పనులు, హైపో క్లోరైడ్ ద్రావణం పిచికారీ చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. నీటి ట్యాంకుల్లో బ్లీచింగ్, క్లోరినేషన్ చేయాలని, సరఫరా చేసే క్రమంలో నీరు ఎక్కడా కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఆరోగ్యధికారి విశ్వేశ్వరరెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుడ్డాను కలిసిన టిడిపి నాయకులు, అధికారులు

## - నేడు సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించనున్న బుడ్డా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి మొదటి సారిగా టిడిపి కార్యాయలంలో అందుబాటులో ఉండడంతో టిడిపి ముఖ్య నాయకులు, నాయకురాళ్లు, అధికారులు పుష్పగుచ్ఛంతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటి సారిగా ప్రజలకు అందుబాటులోకి రావడంతో టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ ప్రజాభిమానమే తనను గెలుపించిందని, ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా గతంలో పనిచేశానని, పదవిలో



ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి మహిళ నాయకురాళ్లు



ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకలు

ఉన్నా లేకున్నా నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో అండగా నిలిచి సేవలందించానని అన్నారు. తనపై నమ్మకంతో అఖండ విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా వెన్నంటే ఉండి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని , అధికారుల, నాయకుల, కార్యకర్తల, అభిమానుల, ప్రజల సహకారంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతానని అన్నారు. ఆత్మకూరు ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరందించేందుకు తన తండ్రి ఆకాంక్ష, ఆత్మకూరు ప్రాంత రైతుల చిరకాలవాంచ అయిన సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు అంకితం చేయడం జరిగిందన్నారు. బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం ఎత్తిపోతల పథక నిర్వహణను పరిశీలించి రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నేడు సందర్శించడం జరుగుతుంద ని అన్నారు.

## తమ సమస్యలను నేరుగా

# ఎస్పీకి ఫిర్యాదు చేయండి : ఎస్పీ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ప్రజలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి ఫిర్యాదుదారులు 9154987020కు ఫోన్ చేసి తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముందుగా మీ సమస్యను మీ పోలీస్ అధికారి దృష్టికి తీసుకుని వెళ్లాలని సదరు సమస్యకు న్యాయం జరగకపోతే జిల్లా పోలీస్ అధికారికి పోన్ చేసి సదరు సమస్యను మీ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారి దృష్టికి తీసుకుని వెళ్లకుంటే సమయం వృధా అవుతుందని కావున ప్రజలు అర్థం చేసుకోగలరని తెలిపారు. ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి జాబ్ ఇప్పిస్తామని మోసం చేసినా, బిట్ కాయిన్స్‌కు సంబంధించి లోన్ యాప్‌లో మోసపోయిన మరి ఏ ఇతర ఫైబర్ మోసాలకు గురైన వారు మొదటగా 1930నంబర్‌కు లేదా సైబర్ క్రైం ప్రభుత్వ వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

# మంత్రి ఫరూక్‌ను సన్మానించిన రెడ్‌క్రాస్



మంత్రి ఫరూక్‌ను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఎమ్మెల్యే, మంత్రి ఫరూక్‌ను రెడ్‌క్రాస్ బృందం వైస్ చైర్మన్ మారుతి ఆధ్వర్యంలో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ బాబన్, చైర్మన్ దస్తగిరి, తదితరులు పాల్గొని ఫరూక్‌ను ఘనంగా సత్కరించారు. నంద్యాల జిల్లాలో రెడ్‌క్రాస్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు.

# నీటిముంపు బాధితులపై సమగ్ర విచారణ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని జానాలా గూడెం, బలపాలపిట్ట, సిద్ధేశ్వరం గ్రామాల్లో స్థానికతపై సమగ్ర విచారణ చేపటిట్టినట్లు ఇరిగేషన్ డిప్యూటి ఇంజనీర్ గీతా మహాలక్ష్మి తెలిపారు. గత రెండు రోజుల క్రితం టీడీపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు నీటి మునక భూములు అప్పగించాలని వినతిపత్రం ఇవ్వడంతో ఇరిగేషన్ అధికారుల్లో చలనం మొదలైంది. బుధవారం ఇరిగేషన్ అధికారులు ఆ ముంపు గ్రామాలను పేర్కొని ఇంటింటి సర్వే చేస్తున్నారు. ఈ మూడు గ్రామాల్లో ఎంతమంది నివాసం ఉన్నారు, ఎవరెవరికి పొలాలు ఉన్నాయి, రేషన్ కార్డు, ఆధార్‌కార్డులను పరిశీలించి సర్వే చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సంద ర్భంగా డిప్యూటి ఇంజనీర్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ గ్రామాల్లో స్థానికతను నిర్ధారణ చేసేందుకు సర్వే చేపట్టినట్లు తెలిపారు. జానాల గూడెం, బలపాల పిట్ట, సిద్దేశ్వరం గ్రామాల్లో సమగ్ర సర్వేచేసి ఆ వివరాలను జిల్లా కలెక్టర్‌కు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



విచారణ చేస్తున్న ఇరిగేషన్ డీఈ